రోగులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలి

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

గురువారం | 05 మార్చి , 2026 | పేజీలు : 06

కోదాడ నియోజక వర్గాన్ని సస్యశ్యామలం చేస్తాం

మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

ప్రజాపక్షం/కోదాడ రూరల్ : కోదాడ నియోజక వర్గాన్ని వ్యవసాయంలో సస్యశ్యామలం చేస్తామని రాష్ట్ర ఆహార పౌరసరఫరాల, నీటిపారుదల శాఖల మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పాలేరు వాగుపై రెడ్ల కుంట వద్ద నిర్మిస్తున్న రెడ్లకుంట ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులను అధికారులు, కాంట్రాక్టర్లతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెడ్లకుంట ఎత్తిపోతల పథకం నిర్మాణ పనుల వేగం పెంచాలని, నాణ్యతా ప్రమాణాల్లో రాజీపడవద్దని, మే నెల చివరి వరకు ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి బలహీన వర్గాల ప్రజలకు మేలు చేసేందుకు ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో నియోజక వర్గంలో పలు ఎత్తిపోతల పథకాల నిర్మాణ పనుల ప్రాజెక్టులు చేపట్టామన్నారు. రెడ్లకుంట వద్ద రూ.14కోట్లతో ఎత్తిపోతల పథకాన్ని చేపట్టామన్నారు. ఈ పథకం ద్వారా నల్లబండగూడెం, కాపుగల్లు, రెడ్లకుంట పరిధిలో 4,500 ఎకరాలకు సాగునీరు అందుతుందని అలాగే గ్రామాలలో త్రాగునీరు కూడ అందించడం జరుగుతుందన్నారు. ప్రాజెక్టు భూసేకరణ నిమిత్తం 3 ఎకరాల 39 కుంటల భూమి సేకరించి రైతులకు రూ.2కోట్లు చెల్లించామన్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణలో అత్యధిక వరి పంట పండి రికార్డ్స్ సృష్టించిందని తెలిపారు. మొత్తం 72లక్షల మెట్రిక్ టన్నుల వరి పండిందని, రైతుల నుండి కొనుగోలు, బోనస్ మొత్తం కలిపి రూ.19,800కోట్లు చెల్లించామని, రాజకీయాలకు అతీతంగా కోదాడ, హుజూర్‌నగర్ రెండు నియోజక వర్గాలను అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సిఇ రమేష్, ఆర్‌డిఓ సూర్యనారాయణ, నీటిపారుదల అధికారులు, గుత్తందారులు, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధిలు పాల్గొన్నారు.

స్నేహం రమ్మంది.. కాలువ కబళించింది!

హోలీ సంబరాలు... రెండు కుటుంబాల్లో మిగిల్చిన విషాదం...

ప్రజాపక్షం/హాలియా: స్నేహాలు ఎంత మధురమో...ప్రమాదాలు అంతకంటే భయంకరం...తెలిసి తెలియని వయసు స్నేహం పిలుస్తుంది...ఆ పిలుపులో ఉండే మాధుర్యాన్ని కాదనలేని ఆ బంధం ఎంత దూరమైనా... ఎంత ప్రమాదమైన... ఎంతవరకైనా వెళ్లాలనుకుంటుంది. ఇది స్నేహానికి ఉన్న గొప్పతనం... కానీ ఆ మధురమైన స్నేహం వెనుక తెలియకుండా జరిగే ప్రమాదాలు అంతకంటే ఎక్కువ భయంకరంగా ఉంటాయన్నది స్నేహమెరుగదు. అలాంటి సంఘటన ఒకటి హోలీ రోజైన మంగళవారం హాలియా ఎడమ కాలువ బ్రిడ్జి వద్ద చోటుచేసుకుని రెండు కుటుంబాలలో తీరని విషాదాన్ని నింపింది. సంఘటనకు సంబంధించిన వివరాలలోకి వెళితే మంగళవారం హోలీ సందర్భంగా ముగ్గురు స్నేహితులు సరదాగా మాట్లాడుకుంటూ తెచ్చుకున్న ఒక బిర్యానీ పాకెట్ నే ముగ్గురు స్నేహితుడు కలిసి తిని ఆస్వాదిద్దామనుకునే లోపే ముగ్గురులో ఒక స్నేహితుడు బిర్యాని తిని చేతులు కడుక్కుందామని ఎడమ కాలువలో దిగగానే ప్రమాదవశాత్తు కాలుజారి అందులో పడిపోయాడు... అతని వెనకాలే మరో స్నేహితుడు వచ్చి తన కళ్ళముందే తన స్నేహితుడు కాల్వలో పడి కొట్టుకుపోతుంటే తల్లడిల్లిన ఆ స్నేహితుడి మనసు తన స్నేహితుని కాపాడుకోవాలనే ఆలోచన తప్ప అందులో దిగితే ప్రమాదమని గ్రహించని అతను కాల్వలో పడి అతనితో పాటే కొట్టుకుపోయాడు. ఇది చూసిన మూడో స్నేహితుడు కట్టపై నుంచి ఒక అర కిలోమీటర్ పరిగెత్తుతూ కేకలు వేస్తూ తన స్నేహితులని కాపాడాలని అరిచి మొత్తుకున్నా... అతని గోడు ఆలకించే దిక్కు లేక పోవడంతో కాలువలో కొట్టుకుపోతున్న తన స్నేహితులను చూస్తూ దిక్కులు పిక్కటిల్లేలా రోధిస్తున్నా సాయం అందక అతని రోధనలు తన స్నేహితుల్ని కాపాడలేకపోయాయి. సంఘటనకు సంబంధించిన వివరాలు కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన ప్రకారం హాలియా కు చెందిన ముగ్గురు స్నేహితులు ఆలేటి కార్తీక్, బబ్లు చారి, నాని లు ఇద్దరు బైక్ సర్వీసింగ్ సెంటర్లో, నాని బైక్ మెకానిక్ గా పక్కపక్క షాపుల్లో పనిచేస్తున్నారు. మంగళవారం హోలీ కావడంతో షాపులు బంద్ చేసి హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం ఎవరికళ్లకు వారు వెళ్లారు. సాయంత్రం ఐదు గంటల సమయంలో నాని తన స్నేహితుడైన బబ్లు చారి కి ఫోన్ చేసి బయటికి వెళ్దాం రమ్మంటూ పిలిచాడు. దీంతో బబ్లు చారి కూడా తన స్నేహితుడైన కార్తీక్ ను కూడా వెంట తీసుకెళ్తామని చెప్పాడు. బబ్లు చారి, నాని కలిసి కార్తీక్ ఇంటి కి వెళ్ళగా కార్తీక్ పడుకొని ఉన్నాడు. అయితే స్నేహితులు రావడంతో పడుకున్న కార్తీక్ లేచి వారితోపాటు వెళ్లాడు. ముగ్గురు కలిసి హలియా బిర్యానీ సెంటర్ వద్ద ఒక బిర్యాని తీసుకొని ఎడమ కాలువ బ్రిడ్జి పైకి వెళ్లారు. అక్కడ ముగ్గురు బిర్యానీ తిని చేతులు కడుక్కుందామని బ్రిడ్జి పక్క ఉన్న మెట్ల వద్దకు వచ్చి చేతులు కడుక్కునేందుకు మొదట వచ్చిన కార్తీక్ కాలుజారి ఎడమ కాలువలో పడ్డాడు. కార్తీక్ వెనకాలే వచ్చిన బబ్లు చారి తన స్నేహితుడు కాలువలో జారిపడటాన్ని గమనించి అతను కార్తీక్ ని కాపాడబోయి తను కూడా కాలువలో పడిపోయాడు. ఇద్దరు కాలువలో పడటానికి చూసిన మరో స్నేహితుడు నాని వెంటనే కేకలు వేయటం ప్రారంభించాడు. ఆ సమయంలో అతనికి ఎవరి సాయం దొరక్క ఒక అర కిలోమీటర్ పరిగెత్తుకుంటూ తన స్నేహితుల్ని కాపాడాలని రోధనలు చేశాడు. కానీ అప్పటికే ఎడమ కాలువలో నీటి ప్రవాహం వేగంగా ఉండడంతో తన కళ్ళముందే స్నేహితులు కాలువలో కొట్టుకుపోయారు. ఇం కేమి చేయాలి అర్థం కాని నాని ఊర్లోకి (మిగతా6లో)

150 ఏళ్ల చరిత్ర కలిగిన భీమ్లా తండాలో

ఘనంగా హోలీ బోలె పండుగ

ఏడేండ్లకు ఒకసారి సంప్రదాయ వేడుకలు

60 అడుగుల ఎత్తుకు ఎగిసిన కామదహనం..

భీమ్లా తండాలో ఆధ్యాత్మిక ఉత్సాహం

ప్రజాపక్షం/మర్రిగూడ: మండలంలోని నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీ భీమ్లా తండా పరిధిలో బుధవారం హోలీ బోలె పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమావత్ విజయ లక్ష్మణ్ మాట్లాడుతూ తమ తండాలో ప్రతి ఏడు సంవత్సరాలకు ఒకసారి హోలీ బోలె పండుగను సాంప్రదాయబద్ధంగా నిర్వహించడం ఆనవాయితీ అని తెలిపారు.సుమారు 150 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ తండా, మొదట 8 కుటుంబాలతో ఏర్పడి ప్రస్తుతం 80 కుటుంబాలుగా విస్తరించింది. రమావత్ నంది నాయక్ నాలుగు కుమారుల్లో పెద్ద కుమారుడైన భీమ్లా నాయక్ పేరు మీదుగా ఈ తండాకు భీమ్లా నాయక్ తండా అనే పేరు వచ్చిందని వివరించారు.ప్రతి ఏడు సంవత్సరాలకు ఒకసారి హోలీ పండుగ రోజు గ్రామస్తులందరినీ ఒకచోట సమీకరించి కట్టెలతో మంటలు రాజేసి సుమారు 60 అడుగుల ఎత్తుకు ఎగిసేలా కామదహనం నిర్వహిస్తారు. ఈ వేడుక ద్వారా తమ తండాకు పాడి పంటలు సమృద్ధిగా పండాలని, పిల్లా పాపలతో అందరూ సుఖసంతోషాలతో జీవించాలని దేవత ఆశీర్వాదాలు కోరుకుంటామని తెలిపారు.అలాగే బంధువులు, తోడబుట్టినవారందరూ ఐక్యంగా ఉండాలని ప్రార్థించారు. కార్యక్రమంలో సాంప్రదాయ గిరిజన దుస్తులతో యువతులు,యువకులు నృత్యాలు చేస్తూ సందడి చేశారు.పూజా కార్యక్రమాన్ని రమావత్ నితిన్, రమావత్ గేరియా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రమావత్ జమ్మల,ఆంబోతు కిషన్,రమావత్ భగన్,బన్సీలాల్,వార్డు సభ్యులు రమావత్ బిక్షం, ఆంబోతు విజయ్, మూడవత్ విమల,మూడవత్ రమేష్ తదితరులు,తండా వాసులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌ల దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : ఎస్‌సి విద్యార్థులు విదేశీ విద్యాలయాల్లో ఉన్నత విద్యను అభ్యసించుటకు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా నిర్వహించబడుతున్న అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకము స్కాలర్‌షిప్ దరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా ఈనెల 31 వరకు దరఖాస్తు చేసుకొనుటకు అవకాశం కల్పించినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి కె దయానంద రాణి ఒక ప్రకటనలో తెలిపారు. యుఎస్ఏ, యుకె, కెనడా, ఆస్ట్రేలియా, సింగపూర్, జర్మనీ, జపాన్, సౌత్‌కొరియా, న్యూజిలాండ్ విశ్వవిద్యాలయాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో చదవలనుకునే ఎస్‌సి విద్యార్థులు ఈ పాస్ వైబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

మహేష్ మృతి బాధకరం

ప్రజాపక్షం/గరిడేపల్లి: భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఒంటిపులి మహేష్ మృతి బాధకరమని ఐఎఫ్‌టియుసి జిల్లా అధ్యక్షులు కామళ్ల నవీన్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కల్మల్‌చెర్వు గ్రామంలో ఆయన మృతదేహంపై పూలమాలలువేసి నివాళులర్పించారు. ఆకాల మృతి చెందిన మహేష్ కుటుంబాన్ని లేబర్ బోర్డు అధికారులు ఆదుకోవాలన్నారు. కేతా కార్యక్రమంలో రవి, రమణయ్య, వీరయ్య, భూష భాస్కర్, శ్రీను,సుధాకర్, సైదులు, గంగయ్య, రామారావు, వేణు రవి పాల్గొన్నారు.

పార్టీ బహిష్కరణ

ప్రజాపక్షం/మోతె : పార్టీ ప్రతిష్టతకు భంగం కలిగించేలా అనైతిక చర్యకు పాల్పడిన సిపిఎం పార్టీ మోతె మండల కార్యదర్శి ములుకూరి గోపాల్‌రెడ్డిని పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేటి నుండి ఆయనకు పార్టీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. ఆయన పాల్పడిన అనైక్యత చర్య వల్ల పార్టీకి తీవ్ర నష్టం కలిగినట్టుగా భావిస్తున్నామన్నారు.

ఇరాన్‌పై దాడులు ఆపాలి

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దాడులను ఆపాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కొత్తబస్టాండ్ వద్ద ఆ పార్టీ ఆధ్వర్యంలో ట్రంప్, నెతన్యాహూల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరాన్‌పై దాడులు చేస్తూ వందలాది మంది అమాయకులను హత్య చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంట నాగయ్య, కునుకుంట్ల సైదులు, పోలెబోయిన కిరణ్, బండి రవి, సామ నర్సిరెడ్డి, బొడ్డు ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియల్లో పాల్గొన్న డిసిసి ఉపాధ్యక్షుడు అనంతరెడ్డి

ప్రజాపక్షం/వలిగొండ : వలిగొండ మండలం వేములకొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పుల యాదయ్య కుమార్తె ఐశ్వర్య మనవరాలు ఝాన్సీ మనుమడు పండు మృతి చెందడంతో బుధవారం కాంగ్రెస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి యాదయ్య కుటుంబాన్ని ఓదార్చి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సామ రాంరెడ్డి, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ రసూల్, నాయకులు పులిపలుపుల రాములు తదితరులు పాల్గొన్నారు

అనుమతులు లేకుండా విచ్చలవిడిగా భారీ హోర్డింగ్‌లు

పట్టించుకోని మున్సిపల్ అధికారులు

మున్సిపల్ ఆదాయనికి గండి

ప్రజాపక్షం/ఆలేరు : ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని జాతీయ రహదారికీ ఆనుకుని ఉన్న భవనాలు, కాళీ ప్లాట్స్‌లలో, వాహనాల దారులకు విఘాతం కలిగిస్తూ ఇబ్బడిముబ్బడిగా ఉండే భారీ హోర్డింగ్లను నియంత్రించడంలో ఆలేరు మున్సిపాలిటీ అధికారులు విఫలమయ్యారనే చెప్పాలి, అడుగడుగునా నిబంధనలు ఉల్లంఘిస్తు యాడ్ ఏజెన్సీలు భారీ హోర్డింగ్లను ఏర్పాటు చేసుకుని మున్సిపాలిటీ అదాయానికి గండి కొడుతున్న మున్సిపాలిటీ అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడటం లేదు, వర్షాకాలంలో ఈదురు గాలులకు భారీ వర్షాలకు, భారీ హోర్డింగ్‌లు జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న వాహనాలపై పలు మార్లు ఫ్లెక్సీలు ఊడి పడటంతో స్వల్ప గాయలతో బైట పడ్డారు. ఈ ప్రమాద స్థాయి తీవ్రమయితే జరిగే ప్రమాదం ఎంత పెద్ద ఎత్తున ఉంటుందో మనిషి ఊహకే వదిలేయాలి, ఇకనైనా మున్సిపాలిటీ అధికారులు నిత్యం స్పెషల్ డ్రైవ్ ద్వారా వ్యాపార సంస్థల, భారీ హోర్డింగ్‌ల నిర్వాహకులకు ప్రచార ప్రక్రియలో నిబంధనలు వివరించి నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై తక్షణం చర్యలు చేపట్టి పర్మిషన్ లేని వారి పై ఉక్కుపాదం మోపి జరిమానాలు విధించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

నిరుపేదలకు అండగా నిలవడం అభినందనీయం

ప్రజాపక్షం/మునగాల: ఉచిత మెగ వైద్యశిబిరాల ద్వారా నిరుపేదలకు అండగా నిలవడం అభినందనీయమని సూర్యాపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామంలో స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్టు కోదాడ, నర్సింహాపురం గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లోని మలకపేట యశోధ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం సర్పంచ్ వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు గతంలో ఇలాంటి క్యాంపుల ద్వారా కంటికి సంబంధించిన పరీక్షలు చేసి 50 ఆపరేషన్లు చేసినట్లు, ఈ క్యాంపు ద్వారా 400 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు నీలా సత్యనారాయణ, పయిడిమర్రి సత్యబాబు, డాక్టర్ రవితేజ, ప్రధాన కార్యదర్శి చారుగండ్ల ప్రవీణ రాజశేఖర్, ఓరుగంటి కిట్టు పాల్గొన్నారు.

అరాచక శక్తులను ప్రోత్సహించడం సరికాదు

ప్రజాపక్షం/సూర్యాపేట : కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణంలో అరాచక శక్తులను ప్రోత్సహించడం సరైందికాదని మాజీ ఎంపి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. బుధవారం సూర్యాపేటలో కాంగ్రెస్ పార్టీ నాయకుల వరుస దాడులను ఖండిస్తూ జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల పాలనలో అరాచకాలు తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. పట్టణంలో అభివృద్ధిని విస్మరించి బిఆర్ఎస్ నాయకులపై దాడులు చేస్తామంటే సహించేది లేదన్నారు. మొన్న 23, నిన్న 9వ వార్డులలో తమ నాయకులపై వరుసగా దాడులకు పాల్పడటం ఏమిటని ప్రశ్నించారు. పోలీసులు సరైన విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక మంత్రులు, ఆ పార్టీ నాయకులపై క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. దాడులు ఆపకపోతే పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, నాయకులు ఉప్పల ఆనంద్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, మాజీ ఎంపిపి నెమ్మాది బిక్షం, మాజీ జడ్‌పిటిసి జీడి బిక్షం, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సవరాల సత్యనారాయణ, బూర బాలసైదులు గౌడ్, మాజీ కౌన్సిలర్లు తాహెర్‌పాషా, బత్తుల జానీ తదితరులు పాల్గొన్నారు.

పేద ముస్లింలకు రంజాన్ కిట్ల పంపిణీ

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: రంజాన్ పండుగ సందర్భంగా మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సహకారంతో అందించిన రంజాన్ కిట్లను బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ పేద ముస్లింలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు మానవత్వానికి, దాతృత్వానికి ప్రతీకగా నిలుస్తున్నారని కొనియాడారు. సర్వమత సమానత్వాన్ని, సౌభ్రాతృత్వాన్ని ప్రదర్శిస్తూ ప్రతి ఏడాది పవిత్ర రంజాన్ మాసంలో ముస్లీం కుటుంబాలకు తమవంతుగా సహాయమందిస్తున్నారని అన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో రైస్ మిల్లర్స్ సాయం అందించారని అన్నారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్స్ గౌరు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గోళ్ల రామ్‌శేఖర్, కార్యదర్శి బాబి, పొలిశెట్టి ధనుంజయ, కోశాధికారి గందె రాములకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రషీద్, మూర్తుజా, హాజీ తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రత్యేక వైద్య శిభిరం

ప్రజాపక్షం/అర్వపల్లి : మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాలలో ప్రత్యేక వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ బి నగేష్ తెలిపారు. మిషన్ హెల్త్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక వైద్య శిభిరంలో ఆరు రకాల విభాగాలతో వైద్య సేవలను ప్రత్యేక వైద్య నిపుణులచే నిర్వహిస్తామన్నారు. గైనకాలజిస్ట్, జనరల్ మెడిసన్, డెంటల్, ఆర్థోపెడిక్, ఆప్తమాలజీ, పీడియాట్రిక్ సంబంధించిన వైద్యులచే చిన్న పిల్లలకు, స్త్రీలకు, పెద్దలకు, వృద్ధులకు, కంటి, దంత సమస్యలు, కీళ్ళు, ఎముకలు, జనరల్ సమస్యలచే వ్యాధులకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల ప్రజలు వైద్యశిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాపక్షం/హుజూర్‌నగర్: ఆశా కార్యకర్తల సమస్యలను వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌కు చెందిన పలువురు ఆశా కార్యకర్తలు నాగన్నను మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యలను ఐఎన్‌టియుసి ద్వారా పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య రంగంలో గ్రామీణ స్థాయిలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశా కార్యకర్తల సేవలు ఆమూల్యమైనవని తల్లిబిడ్డల ఆరోగ్యం, టీకాలు, జ్వర సర్వేలు, ప్రభుత్వ పథకాలు అమలువంటి అనేక కార్యక్రమాల్లో వారు శ్రమిస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో ఆశా కార్యకర్తల సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు సీత, మండల అధ్యక్షురాలు సుశీల, మాలతి, జ్యోతి, సభిత పాల్గొన్నారు.

పారిశ్రామిక పర్యటన అనుభవాన్ని ఇస్తుంది

ప్రజాపక్షం/హుజూర్‌నగర్: డిగ్రీ విద్యార్థులకు పారిశ్రామిక పర్యటన ప్రత్యక్ష పని అనుభవాన్ని , సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తుందని హుజూర్‌నగర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.రామారావు అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ డిగ్రీ కళాశాల ఎకనామిక్స్ విద్యార్థులకు వ్యవసాయ మార్కెట్ కమిటి, గోదాముల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పట్టణంలోని మార్కెట్ కమిటిలో రైతుల నుంచి ధాన్యం కోనుగొళ్లు, గోదాముల నిర్వహణ, రైతు బంధు పథకం వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోతి సంపత్‌రెడ్డి, సులువ చంద్రశేఖర్, దగ్గుపాటి బాబురావు, మార్కెట్ కమిటి సెక్రటరీ ఆర్. సంతోష్‌కుమార్, ఘని, నవీన్‌కుమార్, కళాశాల అద్యాపకులు క్రాంతికుమార్‌పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణం

ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ : మండలంలోని కుప్పిరెడ్డిగూడెంలో కొలువై ఉన్న శ్రీలక్ష్మీ తిరుపతమ్మ గోపయ్యస్వామి దేవాలయంలో గోపయ్య సమేత శ్రీలక్ష్మీ తిరుపతమ్మ కళ్యాణం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రత్యేక వేదికలపై ఉత్సవ విగ్రహాలతో వేదమంత్రాల నడుమ, వేలాది మంది భక్తుల సమక్షంలో ఈ కళ్యాణ మహోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టూరిజం కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పాల్గొన్నారు. శ్రీలక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య అనుగ్రహం ప్రతి ఇంట్లో వెల్లువిరియాలని, అందరూ సుఖంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ ఎంకటి శేఖర్ రెడ్డి, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై విద్యార్థినులకు అవగాహన

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని చింత కుంట్ల ఉన్నత పాఠశాల విద్యార్థినిలకు అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌లు రాజేశ్వరి, వరలక్ష్మి లు బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం అని అన్నారు. బాల్య వివాహాల వలన దుష్పరిణామాలు ఏర్పాడతాయని విద్యార్థినిలకు సూచించారు. ఈకార్యక్రమంలో భారతమ్మ, మణెమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

7న మహిళా దినోత్సవ సభ

ప్రజాపక్షం/నకిరేకల్ : ఈనెల 7న నకిరేకల్ పట్టణంలోని యానాల మల్లారెడ్డి స్మారక భవన్‌లో నిర్వహించనున్న అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ సభను జయప్రదం చేయాలని పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి పజ్జూరు ఉపేంద్రమ్మ పిలుపునిచ్చారు.బుధవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 8 వరకు గ్రామాల్లో మహిళా పోరాట దినోత్సవాలు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసంఘం నాయకులు అంబటి సునీత,గజ్జి లక్ష్మి,రజిత,నాగమణి, సుమతి పాల్గొన్నారు.

గర్భిణులు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి

ప్రజాపక్షం/నకిరేకల్ : మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన గర్భిణీ మహిళలు క్రమం తప్పకుండ చెకప్ చేయిస్తూ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని మండల వైద్యాధికారిణి సూర్య శిల్ప అన్నారు.బుధవారం మండల పిహెచ్‌సి లో జరిగిన ఏఎన్‌సీ కార్యక్రమం లో అడ్లూరు,ఆకారం గ్రామాలకు చెందిన గర్భిణీ మహిళ లతో డాక్టర్ సూర్య శిల్ప మాట్లాడుతూ రాబోయే తరాలు ఆరోగ్యం ఉండాలంటే గర్భిణీ మహిళ లు ఫోష్టి కహారం తీసుకొంటూ ఆరోగ్యం పట్ల శ్రద్ద వహించాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమం లో హెల్త్ సూపర్వైజర్స్ రాములమ్మ,మరియా, దయామని ఏఎన్‌యం లు సుమతి,సునిత,వానరాశి శైలజ,అడ్లూరు ఆకారం గ్రామాలకు చెందిన గర్భిణీ మహిళలు పాల్గొన్నారు.

మొర్సు కృష్ణవేణి మృతికి ప్రముఖులు సంతాపం

ప్రజాపక్షం/నకిరేకల్ : మున్సిపాలిటీ పరిధిలో 19వ వార్డు కు చెందిన మున్సిపల్ ఉద్యోగి మొర్సు శ్రీనివాస్ తల్లి మొర్సు కృష్ణవేణి మృతి చెందారు. ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.సంతాపాన్ని తెలియజేసి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చౌగోని రజిత శ్రీనివాస్, కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దైద రవీందర్, సిపిఎం పట్టణ కార్యదర్శి వంటే పాక వెంకటేశ్వర్లు ,బిఆర్‌ఎస్ నాయకులు సుందర్ పాల్గొన్నారు.

ఘనంగా కనకదుర్గ ఆలయ వార్షికోత్సవం

ప్రజాపక్షం/చిట్యాలః నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో కొలువు దీరిన శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయ 23వ వార్షికోత్సవం బుధవారం ఘణంగా నిర్వహించారు. వార్షికోత్సవం పురస్కరించుకుని అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం, విస్తరణ కోసం అవసరమైన నిధులను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఆలయ కమిటి చైర్మన్ మారగోని అంజనేయులు, పాలక వర్గ సభ్యులు, అర్చకులు దౌలతాబాద్ వాసుదేవశర్మ వీరేశంకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అలాగే గుడి నిర్మాణ చైర్మన్ బొబ్బలి పాండురెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు అమ్మవారికి నూతన పట్టు వస్త్రాలు, వడి బియ్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పందరి గీతరమేష్, మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు పోకల దేవదాసు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువులో రాణించాలి

ప్రజాపక్షం/నలగొండ టౌన్ : విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కొత్త భాను చందర్ యాదవ్ ఆకాంక్షించారు. నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 9వ డివిజన్ గంధంవారిగూడెంలో గల జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాలలో కేఎల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్పోరేటర్ బానోతు ధీప్లా నాయక్ గతో కలిసి 100 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రితో పాటు ఇంగ్లీష్ డిక్షనరీలను పంపిణీ చేశారు.భాను చందర్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షల సమయంలో అవసరమైన సామగ్రి అందించడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం పెంపొందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గీత,ఉపాధ్యాయులు వజ్జే శ్రీనివాస్ యాదవ్,చిన్నాల ఆంజనేయులు, మాధవ రెడ్డి,ముత్తిరెడ్డి,జల్లాల జానయ్య, మంటిపెల్లి లింగయ్య,కందుల శ్రీనివాస్ ఉన్నారు.

టైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో మనోజ్‌కు గోల్డ్ మెడల్

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: నాగార్జున ప్రభుత్వ కళాశాలకు చెందిన విద్యార్థి ఎన్.మనోజ్ యాదవ్ ప్రతిభ చాటారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ కాలేజ్ టైక్వాండో ఛాంపియన్‌షిప్ 2025/2026లో యు80 కేజీల విభాగంలో సీనియర్ కేటగిరీలో గోల్డ్ మెడల్ సాధించారు.ఈ విజయంతో ఆయన అఖిల భారత ఇంటర్ యూనివర్సిటీ నేషనల్స్‌కు ఎంపికయ్యారు. పంజాబ్ రాష్ట్రంలోని డేవ్ విశ్వవిద్యాలయం, జలంధర్‌లో ఈనెల 16 నుండి 20 వరకు జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో మనోజ్ యాదవ్ పాల్గొననున్నారు. ఈ సందర్భంగా బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ అదే మల్లేశం, అధ్యాపకులు,సిబ్బంది మనోజ్ యాదవ్‌ను సత్కరించారు.ఆయన విజయం నాగార్జున ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు గర్వకారణమని వారు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి,ఎం.వెంకట రెడ్డి,నర్సింగ్ కోటయ్య,మన్నెం వెంకటయ్య తదితర బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టు ద్వారా ఇంటికే కల్యాణ తలంబ్రాలు

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : భద్రాద్రి శ్రీసీతారామచంద్ర స్వామి కళ్యాణ తలంబ్రాలను ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా పోస్టు ద్వారా నేరుగా ఇంటికి పంపిణీ చేసే ప్రత్యేక సేవలను అందిస్తున్నట్లు సూర్యాపేట డివిజన్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్ యం సంతోష్ కుమార్ నరహరి తెలిపారు. తెలంగాణ ఎండోమెంట్ శాఖ సహకారంతో నిర్వహిస్తున్న కార్యక్రమంలో రెండు రకాల సేవలు ఉన్నట్లు వివరించారు. రూ.450 విలువ గల అంత్రాలయ అర్చన సేవలో కళ్యాణ తలంబ్రాలు ప్యాకెట్ (1 ముత్యం, కుంకుమ, మిశ్రీ, కాజు గింజలు, తలంబ్రాలు), రూ.151 విలువ గల ముత్యాల తలంబ్రాల సేవలో స్వామి వారి తలంబ్రాల ప్యాకెట్ (1 ముత్యం, తలంబ్రాలు) అను రెండు సేవలున్నట్లు తెలిపారు. భక్తులు అవసరమైన రుసుము చెల్లించి ఏ పోస్టాఫీసులోనైనా ఈ అవకాశాన్ని పొందవచ్చన్నారు. శ్రీసీతారామచంద్ర కళ్యాణోత్సవం అనంతరం తలంబ్రాలు స్పీడ్ పోస్టు ద్వారా భక్తుల గృహద్వారాలకు పంపిణీ చేయబడుతాయని పేర్కొన్నారు. 27న భద్రాద్రిలో జరగనున్న శ్రీరామ నవమి మహోత్సవాలకు హాజరుకాలేని భక్తులకు ఈ సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు.

పలు కుటుంబాల పరామర్శ

ప్రజాపక్షం/నూతనకల్ : మండలంలోని రామలింగాపురం గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు మూరగుండ్ల సైదులు తండ్రి చంద్రయ్య, మండల కేంద్రానికి చెందిన దేవిరెడ్డి మల్లారెడ్డి తండ్రి మారయ్యలు ఇటీవల మృతి చెందగా తుంగతుర్తి నియోజక వర్గ మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ బుధవారం వారి గృహాలకు వెళ్ళి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బిఆర్‌ఎస్‌వి గ్రామ శాఖ అధ్యక్షుడు కోత్వాల నరేష్‌కు ప్రమాదవశాత్తు కాలుకు గాయం కావడంతో వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్, బత్తుల సాయిలు గౌడ్, మహేశ్వరం మల్లికార్జున్, మొగుల్ల వెంకన్న, నాయకులు పాల్గొన్నారు.

పుట్టినరోజు వేడుకలకు ఎమ్మెల్సీ హాజరు

ప్రజాపక్షం/నాంపల్లి: మండల కేంద్రంలోని పి.కె.ఆర్ కన్వెన్షన్ హాల్‌లో బుధవారం నరసింహుల గూడెం గ్రామానికి చెందిన కొమ్మనబోయిన ప్రవీణ్‌భవానీ దంపతుల కుమారుడు యెశ్వీన్ యాదవ్ రెండో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం ముఖ్య అతిథిగా హాజరై బాలుడిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.అంజయ్య చారి,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి తిరుపాటి వెంకటేష్,మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్, మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ గిరి రమ,రేవల్లి సర్పంచ్ బట్టు శ్రీను,మండల కార్యవర్గ సభ్యులు ఊరుపాక వెంకటయ్య, నేరళ్ళ సైదులు, పల్లె సైదులు,గిరి స్వామి,బుషిపాక యాదయ్య,ఉప సర్పంచ్ వడ్డేపల్లి వెంకటాచారి పాల్గొన్నారు.

బిసి రిజర్వేషన్ బిల్లు పెట్టాలి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ఈనెల 16 నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల బిల్లు పెట్టాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడి రాత్రికి రాత్రి ఈడబ్లుఎస్ రిజర్వేషన్ల కింద అగ్రకులాలకు పది శాతం రిజర్వేషన్లు కల్పించి జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీల న్యాయమైన డిమాండ్ నెరవేర్చడంలో సవితి తల్లి ప్రేమను చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు లేకపోవడంతో బీసీలు విద్యా ఉద్యోగ రంగాల్లో వెనుకబడి పోతున్నారని విచారం వ్యక్తం చేశారు. నిజంగా కేంద్ర ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్ బిల్లును పెట్టాలని లేకుంటే కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు తమ పదవులకు రాజీనామా చేయాలన్నారు.

అన్ని సౌకర్యాలు కల్పించాలి

ప్రజాపక్షం/గరిడేపల్లి: భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిల్ ప్రమాదం లేదా ఇతర ప్రమాదంలో మృతి చెందిన వారికి 10లక్షల ప్రమాద బీమా ఇవ్వడానికి డ్రైవింగ్ లైసన్స్ తప్పనిసరి చేయడం సరైన పద్ధతి కాదని సిఐటియు అనుబంధ భవననిర్మాణ కార్మిక మండల అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు అన్నారు. బుధవారం మండలంలోని రేగులగడ్డ తండాలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులు ఎక్కువ మంది నిరక్షరాస్యులని, వారికి సంతకం చేయడం రాదని, లైసెన్స్ లేకపోయిన ప్రమాదం వల్ల మరణిస్తే ఆ కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేసియా ప్రకటించాలని కోరారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 13న జిల్లాకలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నీలమ్మ, వీరమ్మ, శాంతి, శాలమ వీరకుమారి పాల్గొన్నారు.

పోలీస్ గేమ్స్‌కు నల్లగొండ కబడ్డీ క్రీడాకారిణి ఎంపిక

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : స్థానిక టు టౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ప్రతిభావంతమైన కబడ్డీ క్రీడాకారిణి షైక్ నౌషీన్ 2026ఆల్ ఇండియా పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌కు ఎంపికయ్యారు.బుధవారం నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవర్ ఆమెను అభినందించి మాట్లాడుతూ ఈప్రతిష్టాత్మక పోటీలు జమ్మూ అండ్ కాశ్మీర్‌లో మార్చి 7వ తేదీ నుంచి 13వరకు నిర్వహించబడనున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ తరపున షైక్ నౌషీన్ కబడ్డీ జట్టుకు కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వర్తించనున్నారని వెల్లడించారు.

ఘనంగా శ్రీలక్ష్మి నర్సింహ స్వామి వార్ల విగ్రహాల ఊరేగింపు

ప్రజాపక్షం/మునగాల: మండల పరిధిలోని బరాఖత్ గూడెం కృష్ణానగర్ గ్రామాల మధ్య రామాపురం గుట్టపై స్వయంభుగా వెలసిన శ్రీలక్ష్మి నర్సింహ స్వామి కళ్యాణ మహోత్సవం అనంతరం బుధవారం మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామంలో స్వామి వార్లను ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను ట్రాక్టర్‌పై ఉంచి మహిళల కోలాటాలు, డప్పువాయిద్యాల మధ్య భక్తులు అంగరంగవైభవంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, దేవాలయ కమిటి సభ్యులు బేతం రామిరెడ్డి, చల్లా గురవయ్య, వేనేపల్లి శైలజ రమేష్‌బాబు, మండవ వెంకటేశ్వర్లు, కుందురు పిచ్చిరెడ్డి, చిమట సైదులు, చిమట లింగరాజు, రెడ్డిమల్ల సైదులు, చల్లా శేఖర్, మోడె వెంకన్న, నాగరాజు, నారగాని వెంకన్న, బొమ్మనబోయిన వీరబాబు, భాస్కర్,సైదులు పాల్గొన్నారు.

సింగిల్ విండో మాజీ చైర్మన్ మృతి

ప్రజాపక్షం/కోదాడ రూరల్ : మండలంలోని దోరకుంట గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్ జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు మృతి చెందారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆయన మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ చైర్మన్ ముత్తవరపు రమేష్, జాలా శ్రీను, దాసరి వీరబాబు, షేక్ నన్నె సాహెబ్, ముత్తేని రాజమల్లు పాల్గొన్నారు.

గిరిధర్ రెడ్డి జన్మదినం

ప్రజాపక్షం/నూతనకల్ : తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని వారి నివాసంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు శాలువాలుతో సన్మానించి కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, లింగాల రామచంద్రయ్య, మంగళపల్లి నారాయణ, చిర్ర శ్రీనాథ్, కొండ్ర గణేష్ పాల్గొన్నారు.

పిఎం ఎంప్లాయిమెంట్ జనరేషన్ స్కీంపై అవగాహన

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఇండస్ట్రీ ఇన్స్టిట్యూట్ కనెక్ట్ ర్యాంప్ ఇడిసి సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయ్మెంట్ జనరేషన్ స్కీం పై 25 మంది కామర్స్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈఅవగాహన కార్యక్రమంలో పథకం యొక్క ప్రధాన ఉద్దేశాలు,అర్హతలు,బ్యాంకు రుణం సబ్సిడీ దరఖాస్తు విధానం విద్యార్థులకు వివరించారు.ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య శ్రీదేవి,ఇండస్ట్రీ ఇన్స్టిట్యూట్ కనెక్ట్ డైరెక్టర్ డా జక్కా సురేష్ రెడ్డి,ఈడిసి మేనేజర్ ప్రభాకర్ రెడ్డి,అసిస్టెంట్ మేనేజర్లా,ర్షవర్ధన్,పి.మల్లేష్,డాన్ ఫౌండేషన్ ప్రతినిధి ఉయ్యాల శివ పాల్గొన్నారు.

చదువుతో పాటు అథ్లెటిక్స్‌పై దృష్టి పెట్టాలి

ప్రజాపక్షం/కోదాడ: విద్యార్థులు చదువుతో పాటు అథ్లెటిక్స్‌పై దృష్టి పెట్టి అనుకున్నది సాధించాలని అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్‌లో ప్రతిభ కనబర్చి కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే స్కాలర్‌షిఫ్, ఉచిత ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్లు పొందవచ్చని క్రీడాకారిణి పాలడుగు జ్యోతి అన్నారు. బుధవారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ, అంతర్జాతీయ ఎక్స్పర్ట్ టాక్ (నిపుణుల ఉపన్యాసం) కార్యక్రమంలో చిన్నారి పాల్గొని మాట్లాడారు. అనంతరం మండల విద్యాధికారి సలీంష రిఫ్ మాట్లాడుతూ ఖ్యాతిస్పోర్ట్స్ అకాడమి సారథ్యంలో అభిరుచి గల బాల, బాలికలకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. అనంతరం క్రీడాకారిణి పాలడుగు జ్యోతిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.మార్కేండేయ, ఉపాధ్యాయులు బడుగుల సైదులు, పద్మ పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ స్థల పరిశీలన

ప్రజాపక్షం/మునగాల: మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో మాదిగ గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు జాతీయ రహదారి పక్కన ఉన్న మాదిగ కమ్యూనిటి హాల్ స్థలంలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహంతో పాటు స్థల పరిశీలన చేసినట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఏపూరి రాజు మాదిగ, మండల అధ్యక్షుడు గుడిపాటి కనకయ్య మాదిగ లు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ స్థలంలో గత గ్రామ పంచాయతీ సర్పంచ్ హాయంలోనే అంబేద్కర్ విగ్రహ పెట్టడానికి నామకరణం చేపట్టడం జరిగిందని, గ్రామంలో ఉన్న నిరుపేద మాదిగ కుటుంబానికి చెందిన వారు గత పది సంవత్సరాలుగా స్కూల్ బిల్డింగ్‌ను కమ్యూనిటి హాల్‌గా ఉపయోగించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాతకోట్ల నాగరాజు, కొత్తపల్లి అంజయ్య, లంజపల్లి శ్రీను, తాళ్ల పాక వెంకట్రావ్, తాళ్లపాక బిక్షం, కొమ్ము నాగేశ్వర రావు, తాళ్లపాక ప్రకాశ్, బొడ్డు ఆదాం పాల్గొన్నారు.

మున్సిపల్ పోరులో గుండు సున్నా ఎవరికో చూపిస్తాం

ఎమ్మెల్యే వీరేశం వ్యాఖ్యలపై చిరుమర్తి లింగయ్య సవాల్

ప్రజాపక్షం/నకిరేకల్ : వచ్చే నకిరేకల్ మున్సిపల్ ఎన్నికల్లోనే బీఆర్ఎస్‌కు గుండు సున్నా తెప్పిస్తానన్న ఎమ్మెల్యే వీరేశం వ్యాఖ్యలను మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఖండించారు. దమ్ముంటే పోలీసు యంత్రాంగం సాయం లేకుండా రిఫరెండంకు రావాలి. అప్పుడు ప్రజలు ఎవరి పక్షాన ఉన్నారో, గుండు సున్నా ఎవరికో తెలుస్తుంది" అని సవాల్ విసిరారు.బుధవారం నకిరేకల్ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.చిట్యాల మున్సిపల్ ఎన్నికల్లోనైతిక విజయం మాదే కాంగ్రెస్ గెలుపు నైతిక విజయం కాదని విమర్శించారు. స్వల్ప మెజార్టీతో గెలిచి సంబరాలు చేయడంహాస్యాస్పదమన్నారు. అధికార బలంతో వ్యాపార వేత్తలు,రైతులనుబెదిరించిఓట్లువేయించుకున్నారని ఆరోపించారు. క్షేత్రస్థాయిలో నైతిక విజయం బీఆర్ఎస్‌దేనని స్పష్టం చేశారు.హోరి వేదుకల్లో రాజకీయాలు మాట్లాడటం ఎమ్మెల్యే సంస్కృతికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్,మండల అధ్యక్షులు నవీన్ రావు, వెంకట్ రెడ్డి,మాజీ ఎంపీటీసీలు గణేష్,వెంకన్న,సర్పంచి వీరయ్య,నాయకులు అమీర్ పాషా,వినయ్,అశోక్ పాల్గొన్నారు.

బంజారాలతో కలసి హోలీ వేడుకల్లో ప్రభుత్వ విప్

ప్రజాపక్షం/ బొమ్మలరామారం : హోళీ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మండలంలోని గోవింద్ తండాలో గిరిజన మహిళలు, యువకులతో కలిసి రంగులు చల్లుకుంటూ హోళీ సంబురాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గిరిజన మహిళలు రంగులు పూశారు. అలాగే మహిళతో కలిసి మాస్ డ్యాన్స్ చేశారు. అక్కడ ఉన్న వారందరిలో జోష్ నింపారు. ఇక తనదైన శైలిలో స్టెప్పులు వేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. కులం, మతం, చిన్న, పెద్ద తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు పాల్గొనే వేడుక హోళీ అని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. గోవింద్ తండ గ్రామాన్ని దత్తత తీసుకొని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రాన్ని, ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని విధాలా ఈ ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హోళీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములు నాయక్, మహిళా అధ్యక్షురాలు సునీత నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు నందరాజ్ గౌడ్, స్థానిక సర్పంచ్ మంగ్తయా నాయక్, ఉపసర్పంచ్ రాజేష్ నాయక్, చీర సత్యనారాయణ, మోకు మధుసూదన్ రెడ్డి, జంగారెడ్డి, గట్టయ్య, ఆగం రెడ్డి, నరసింహ నాయక్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నామకరణోత్సవంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి బుధవారం పోచంపల్లి పట్టణానికి చెందిన పక్కా తెలంగాణ యూట్యూబ్ సీఈవో కూరపాటి రాములయ దంపతుల కవల కుమారుల నామకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను దీవించి నామకరణం చేసి ఆశీర్వదించారు. అనంతరం ఆయన పోచంపల్లి మున్సిపాలిటీ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు నివాసంలో ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించి సహకార బ్యాంకులలో తీసుకున్న రుణాలను మాఫీ చేసి సహకరించాలని చేనేత భరోసా ఇప్పించాలని కోరారు. త్వరలో మంత్రి పదవి దక్కాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు భారత లవ కుమార్, జిల్లా సీనియర్ నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, నల్గొండ జిల్లా డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు మర్రి నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి, తొలి వెలుగు రఘు క్రాంతి దళ్ ప్రెసిడెంట్ పృథ్వీరాజ్ ఉన్నారు.

యుద్ధాన్ని ఆపాలి

ప్రజాపక్షం/మునగాల: ఇరాన్‌పై ఇజ్రాయిల్ బాంబులదాడిలో 165 మంది చిన్నారుల మృతికి నిరసనగా కోదాడ పట్టణంలోని తేజటాలెంట్ పాఠశాల విద్యార్థులు బుధవారం ప్రధాన రహదారిపై నిరసన ర్యాలీ నిర్వహించారు. యుఎన్‌వో జోక్య చేసుకుని యుద్ధాన్ని ఆపాలని నినాదాలు చేశారు. ఈసందర్భంగా పాఠశాల డైరెక్టర్ జానకిరామయ్య మాట్లాడుతూ యుద్ధాలతో దేశాలకు నష్టం వాటిల్లితుందన్నారు. ప్రపంచ శాంతికోసం దోహదపడాల్సిన అమెరికా యుద్ధాన్ని ప్రేరేపిస్తుందన్నారు. యుద్ధంలో చిన్నారుల జీవితాలు చదిమివేయబడిన దుర్గటన ప్రతి ఒక్కరిని కలిచివేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరి సంతోష్‌కుమార్, ప్రిన్సిపాల్ సోమానాయక్, ఇన్‌ఛార్జి రామ్మూర్తి, నవ్య, రేణుక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దేవాలయ అభివృద్ధికి విరాళం

ప్రజా పక్షం/వేములపల్లి; మండలంలోని సల్కునూరు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ అభివృద్ధికి రూ.5లక్షల1116లను అదే గ్రామంలో పుట్టి పెరిగిన చాడా ఇంద్రసేనారెడ్డి ధనలక్ష్మి కుటుంబ సభ్యులు విరాళంగా ఇచ్చారు.ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు పాడిపంటలు సమృద్ధిగా పెరుగుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండేలా దీవెనలు అందిస్తున్న స్వామివారికి నావంతు సహాయం చేయడం చాలా సంతోషంగా ఉన్నదని అన్నారు. ఈకార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి సునంద చాడా నిఖిల్ రెడ్డి,ఐఎఫ్ఓ శ్రావణి దినేష్ రెడ్డిలు ఈ భారీ మొత్తాన్ని చెక్కు రూపంలో గ్రామ పుర ప్రముఖుల సమక్షంలో దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశారు.

మైక్ సెట్ అందజేత

ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : చేనిగాచెర్ల గ్రామంకు చెందిన బింగి నరేష్ యాదవ్ స్వంత డబ్బులతో వల్ల అమ్మ నాన్న బింగి శాంతమ్మ పెంటయ్య జ్ఞాపకర్థంగా భువనగిరి మండలం తుక్కాపురం గ్రామ పంచాయతీకి మైక్ సెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జనగాం పాండు ఆధ్వర్యంలో బింగి నరేష్ యాదవ్‌కు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లోకేష్, ఉపసర్పంచ్ రాసాల లింగస్వామి యాదవ్, వార్డు మెంబెర్స్ జనగాం ఇంద్రిరమ్మ పాల్గొన్నారు.

ఎంపిడిఒకు వినతి పత్రం

ప్రజాపక్షం/రామన్నపేట : ప్రభుత్వం పద్మశాలీలకు ఇస్తున్నటువంటి 50 సంవత్సరాలు దాటితే ఇస్తున్న ఆసరా పెన్షన్ విషయంలో జియోట్యాగ్ నెంబర్ తప్పని సరి అని దరఖాస్తులు స్వీకరించని కారణంగా ఇట్టి విషయంలో ప్రభుత్వం జియోట్యాగ్ తప్పనిసరి ఉండాలని ప్రభుత్వం ఇచ్చినటువంటి జీవో కాపీని అందించాలని సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 6(1) ఇవ్వాలని రామన్నపేట ఎంపీడీవో ఆఫీస్‌లో సూపరిండెంట్ శ్రీనివాస రెడ్డి తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి రాపోలు నరసింహా నేత వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రామన్నపేట మండల శాఖ అధ్యక్షులు మీర్జా ఫజల్ బేగ్, తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షులు బత్తుల సత్యం, రామన్నపేట పట్టణ శాఖ అధ్యక్షులు దిండిగల రాములు, నాయకులు విశ్వనాథం పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో మాజీ పార్లమెంట్ సభ్యులు

ప్రజాపక్షం/రామన్నపేట : యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధిలోని కొమ్మాయిగూడెం వాస్తవ్యులు బిజెపి సీనియర్ నాయకులు గోపగోని ధర్మరాజు కూతురు సుష్మ స్వరాజ్ పెళ్లికి మాజీ పార్లమెంట్ సభ్యులు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ బూర నర్సయ్య గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి, నకిరేకల్ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య, స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య, దావూనూరి వెంకటేష్, కట్ట యాదయ్య పాల్గొన్నారు.

శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవ



ప్రజాపక్షం/భువనగిరి : స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు మానేపల్లి రామారావు, మురళీకృష్ణ, గోపీకృష్ణలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని చింతకుంట్ల ఉన్నత పాఠశాల విద్యార్థినిలకు అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌లు రాజేశ్వరి, వరలక్ష్మీ లు బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం అని అన్నారు. బాల్య వివాహాల వలన దుష్పరిణామాలు ఏర్పాడతాయని విద్యార్థినిలకు సూచించారు. ఈకార్యక్రమంలో భారతమ్మ, మణెమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

'ప్రజా పాలన -ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలి

ప్రజాపక్షం/యాదాద్రి కలెక్టరేట్ : మార్చి 6 నుండి జూన్ 12 వరకు నిర్వహించే 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ 99 రోజులకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలి అన్నారు. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకునేందుకు పూర్తి నివేదికలు తయారు చేయాలన్నారు. శానిటేషన్, పెండింగ్ ఫైల్స్, రెవిన్యూ శాఖలో పెండింగ్ ఫైల్స్, హెల్త్, హౌసింగ్, ఎడ్యుకేషన్, అంగన్వాడీ, అగ్రికల్చర్, హాస్టల్, ధాన్యం కొనుగోలు, వంటి వివిధ శాఖల అధికారులు విధి విధానాలు ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి జయ, ఆర్డీవోలు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

శ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి జాతరలో అపశృతి

అగ్నిగుండంలో పడి పదిమందికి తీవ్ర గాయాలు – ఏరియా ఆసుపత్రికి తరలింపు

భద్రతా ఏర్పాట్లపై భక్తుల ఆగ్రహం

ప్రజాపక్షం/వేములపల్లి: మండలంలోని ఆమనగల్లు గ్రామంలో ప్రతిష్టాత్మకంగా జరిగే శ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం జాతరలో బుధవారం రాత్రి విషాద ఘటన చోటుచేసుకుంది.పార్వతీ రామలింగేశ్వర స్వామి కళ్యాణం అనంతరం నిర్వహించే అగ్నిగుండాల కార్యక్రమంలో అపశృతి సంభవించింది.ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న ఆచార ప్రకారం పల్లకిని అగ్నిగుండాల మీదుగా తీసుకెళ్తుండగా,అధిక సంఖ్యలో భక్తులు ఒకేసారి ముందుకు దూసుకెళ్లడంతో తొక్కిసలాట జరిగింది.ఈక్రమంలో పదిమంది భక్తులు అగ్నిగుండంలో పడిపోవడంతో తీవ్రంగా గాయపడ్డారు. మరి కొందరికి స్వల్ప గాయాలు అయ్యాయి.అగ్నిలో చిక్కుకున్న వారిని అక్కడే ఉన్న పోలీసులు,సిబ్బంది సాహసోపేతంగా రక్షించారు. గాయపడిన వారిని తక్షణమే సమీప ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.ఈ ఘటనపై భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.జాతరకు భారీగా జన సందోహం వచ్చే విషయం తెలిసినా సరైన భద్రతా చర్యలు తీసుకోలేదని, అగ్నిగుండాల వద్ద నియంత్రణ ఏర్పాట్లు తగినంతగా లేకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపిస్తున్నారు.ఆలయ కమిటీ మరియు నిర్వాహకుల నిర్లక్ష్యంపై స్థానికులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

ఘనంగా రామలింగేశ్వర స్వామికి అభిషేకం

ప్రజాపక్షం/చింతపల్లి : మండల పరిధిలోని తీదేడు గ్రామంలో భవానీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామికి అభిషేకాలు, వ్రతాలు ఘనంగా ప్రారంభమైనవని గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్‌రెడ్డి తెలిపారు. బుధవారం నిర్వహించిన స్వామి వారి అభిషేకం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ శివుడు ఐశ్వర్య కారకుడని, ఎన్నో ఆటంకాలు తొలగించి సంతోషాన్ని, ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాడని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సత్యనారాయణ వ్రతాలు, గండదీపాలు, మొక్కులు చెల్లించుకోవడం స్వామి పై నమ్మకానికి నిదర్శనమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్లు ఉలుపాల శేఖర్‌రెడ్డి,

ధరణిపతి రమణారావు, మాజీ పి.ఏ. సి.యన్ డైరక్టర్ తిరుమణి పాపయ్య, ఆలయ పురోహితులు సురభి ప్రభాకర్, శర్మ, గ్రామస్తులు సిమర్ల శ్రీను యాదవ్, మర్రు పవన్ కుమార్, పరమేష్, ముదిరాజ్, ఉడుత శంకరయ్య పాల్గొన్నారు.

గిరిజన తండాల్లో హోలీ సంబరాలు

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; హోలీ గిరిజనులకు ప్రత్యేకమైన పండుగ ఎక్కడున్నా సరే హోలీ రోజు ఊళ్లకు వెళ్లి హోలీ వేడుకలు చేసుకుంటారు. హోలీ పండుగ గిరిజనుల సాంప్రదాయాలకు నిలువుటద్దం. ఐదు ఏళ్లకు ఒక సారి సాంప్రదాయకంగా జరుపుకునే హోలీ వేడుకలు మండలంలోని గన్యనాయక్ తండా, దంజిలాల్ తండాలలో పాంచ్ నంగేరి హోలీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. రెండు తండాల ప్రజలు సుమారు మూడు వేల మంది కలిసి ఒకే ప్రాంతంలోని తండాలలో హోలీ ఉత్సవాలు ఎంతో వైభవంగా నిర్వహించుకున్నారు. మూడు రోజుల పాటు జరిగే హోలీ వేడుకలు చిన్నా, పెద్దా అంతా కలిసి హోలీని ఆనందోత్సహాల్లో తెలియాడారు. అనంతరం బుధవారం తెల్లవారు జామున కామదహనం నిర్వహించారు. అంతకు ముందు రోజు రాత్రి తండాలలోని ప్రతి ఇంటి నుండి కట్టెలు తీసుకొచ్చి వాటిని కామదహనం చేసే చోట కుప్పగా

పేర్చి కులపెద్దలు ఈ కుప్ప చుట్టూ తిరిగి పూజలు చేస్తారు. తండాలో ఉట్టిన మగ పిల్లలను కామదహనం చేసే దగ్గరకు తీసుకొచ్చి కాముడి ఆశీర్వాదం పొందుతారు. పిల్లలకు బొట్టుపెట్టించి ఇళ్లకు తీసుకెళ్తారు. గురువారం రోజు రంగులు చల్లుకునే కార్యక్రమంతో పాటు విందు భోజనాలు ఉంటాయని హోలీ నిర్వహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో రమావత్ కొట్య గేర్యా, రమావత్ అచ్చాలి గేరని, రవి బావోజి, హాతీరామ్ బావోజీ, దంజిలాల్ తండా సర్పంచ్ రమావత్ రామునాయక్, గన్యనాయక్ తండా సర్పంచ్ రమావత్ గోజీ, మాజీ సర్పంచ్‌లు రమావత్ శ్రీనునాయక్ పాల్గొన్నారు.

పేదల కడుపు కొట్టడానికే కాంగ్రెస్ ప్రభుత్వం

ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :పేదల కడుపు కొట్టడానికే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. బుధవారం యాదగిరిగుట్ట పట్టణ శాఖ ఆధ్వర్యంలో యాదగిరిపల్లి, బీసీ కాలనీల్లోని నిషేధిత జాబితాలో ఉన్న ఇళ్ల బాధితులను వారు కలిసి పరామర్శించారు. 762 కుటుంబాల భవిష్యత్తు ప్రశ్నార్థకం ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ పట్టణంలోని ఇందిరా కాలనీ, బీసీ కాలనీ, యాదగిరిపల్లి ప్రాంతాల్లో సుమారు 762 ఇళ్లను ప్రభుత్వం నిషేధిత జాబితాలోకి చేర్చిందని మండిపడ్డారు. దీనివల్ల బాధితులు తమ ఇళ్లను అమ్ముకోవడానికి, కొనడానికి లేదా బ్యాంకు రుణాలు తీసుకోవడానికి వీలు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి జిల్లా భానుచందర్, కార్యదర్శులు దొమ్మాట ప్రభాకర్, ఆలేటి కర్ణ, సురేష్, బోడ బుచ్చి బాబు, వాల్మీకి అజయ్, నరేష్, చైతన్య, వంశీ, అనిల్, శ్యామ్, ప్రవీణ్, నిఖిల్, రమేష్, విజయ్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హోలీ వేడుకలు

ప్రజాపక్షం/మునగాల: మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో హోళీ పండుగ సంబురాలను బుధవారం ప్రజలు, చిన్నారులు, యువత పెద్ద, చిన్న తారతమ్యం లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని ఆనందంగా గడిపారు. అనంతరం హోళీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామంలోని శ్రీనివాసనగర్ తండా వాసులు ప్రతి ఇంటి నుంచి చిన్న, పెద్ద తేడా లేకుండా హోళీ వేడుకల్లో పాల్గొని పండుగ విశిష్టతను తెలిపారు. ఈ కార్యక్రమంలో కొర్ర మాలు, బాణోతు సురేష్‌నాయక్, లింగయ్య, గురుచరణ్, అనిల్, గోపి, శ్రీకాంత్, నాగేశ్వరరావు, రమేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ నంబర్ 2 స్కూల్‌లో పదవ తరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్న 54 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్, యువజన సంఘం అధ్యక్షులు బొమ్మిడి అశోక్ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరారు. 10వ తరగతిలో పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.5,116 నగదు బహుమతి అందజేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో యామా సంతోష్, శ్రీరంగం రాము పాల్గొన్నారు.

యాక్షన్ ప్లాన్ అమలుతో ఉత్తమ ఫలితాలు !

ప్రజాపక్షం/హాలియా: పదో తరగతిలో ప్రభుంత్వ నిర్దేశించిన యాక్షన్ ప్లాన్ అమలుపరుస్తూ ఉత్తమ ఫలితాలు సాధించాలని అనుముల మండల విద్యాధికారి శ్రీనయ్య తెలిపారు.బుధవారం పులిమామిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థుల ఇంటర్నల్ మార్క్స్ రికార్డ్స్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం,సాయంత్రం నిర్వహించే స్టడీ అవర్స్‌లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. రికార్డు పరిశీలనలో జిహెచ్ఎంలు శేషు, శైలజ,ఉపాధ్యాయులు అంజయ్య,రమేష్ స్థానిక ఉపాధ్యాయులు నరసింహ చారి, రవీంద్ర చారి,కొల్లు శ్రీనివాస్ రెడ్డి,రవీందర్ ఉమా రెడ్డి సంధ్య ఉన్నారు.

పురుగుల మందు తాగి యువకుల ఆత్మహత్యాయత్నం

ప్రజాపక్షం/నకిరేకల్(శాలి గౌరారం) : మండలం శాలిలింగోటం గ్రామంలో విషాదం చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు కోనేటి అఖిల్,లోడే పవన్ లు మద్యంలో పురుగుల మందు కలుపుకొని ఆత్మహత్యాయత్నం చేశారు. స్థానికులు సమాచారం ఇవ్వడంతో ఆయువకుల కుటుంబీకులు నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి,పరిస్థితి విషమించడంతో అక్కడి నుంచి నల్లగొండలోని ఓప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్టు సమాచారం.ఈ ఆత్మహత్యయత్నాని వేరే కారణమా ఏమైనా ఉన్నదా అనే కోణం లో అనుమానిస్తున్న స్థానికులు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మల్‌రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి జన్మదినం

ప్రజాపక్షం/డిండి; బిఆర్ఎస్ డిండి మండల పార్టీ యువజన విభాగం అధ్యక్షులు, ఎర్రగుంటపల్లి గ్రామ సర్పంచ్ మల్‌రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకొని బుధవారం ఎర్రగుంటపల్లి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు, అభిమానులు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, వార్డు సభ్యులు, అభిమానులు ఆయనను శాలువా, పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

దశదినకర్మ

ప్రజాపక్షం/రామన్నపేట : యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధిలోని బోగారం గ్రామంలో ఇటీవల కాలంలో కనుక సత్తయ్య మరణించగా వారి దశదినకర్మలో గ్రామసర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్ పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చి, భవిష్యత్తులో ఎలాంటి ఆపద ఉన్నా నేను ఉన్నాను అంటూ భరోసా ఇచ్చి మనోధైర్యం కలిగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బైకాని ఉమామహేష్, వార్డు మెంబర్లు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

కాల్వ కబళించింది!

(మొదటి పేజీ తరువాయి)

వెళ్లి వారి కుటుంబ సభ్యులకు సమాచా రం అందించాడు. అప్పటికే కాలువలో గల్లంతైన ఇద్దరి ఆచూకీ తెలియకపోవడంతో కుటుంబ సభ్యులు కాలువలో తీవ్రంగా గాలించినా ప్రయోజనం లే కుండా పోయింది. బుధవారం కూడా ఆ ఇద్దరి కోసం ఇటు పోలీసులు, అటు కుటుంబ సభ్యులు,గజఈతగాళ్లు గాలిస్తున్న రాత్రి 7 గంటల వరకు వారి ఆ చూకీ లభ్యం కాకపోవడంతో ఇరు కుటుంబాలు తీరని విషాదం అలుముకుంది.

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పకడ్బందీగా నిర్వహించాలి

కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన ప్రగతి 99 రోజుల ప్రణాళికల కార్యాచరణ అమలుపై రెవెన్యూ, పంచాయితీరాజ్, ప్రణాళిక, ఇరిగేషన్, వ్యవసాయం, ఉద్యానవన, విద్య, వైద్య, సంక్షేమ తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడం, సేవలను సమర్థవంతంగా అందించడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యతన్నారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై విపులంగా దిశానిర్దేశం చేశారు. యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు యూత్ వీక్ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లాస్థాయి టెలికమ్యూనికేషన్ కమిటిలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ ఆఫీస్ ద్వారా మాత్రమే ఫైళ్ల స్వీకరణ ఉంటుందని, ఇక నుంచి అన్ని ఫైళ్లు ఈఆఫీస్ ద్వారానే పంపాలని స్పష్టం చేశారు. ప్రత్యేక అధికారులు సంక్షేమ గృహాలను తనిఖీ చేసి నివేదికలు సమర్పించాలని, టాస్క్ ద్వారా యువతకు వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ప్రణాళిక అధికారి ఈ కార్యక్రమానికి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు. జరిగిన కార్యక్రమాలపై ప్రతి రోజు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. యూరియా యాప్ వినియోగం తదితర అంశాలపై రైతు లతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్‌పి నరసింహ, అదనపు కలెక్టర్ సీతారామారావు పాల్గొన్నారు.

రంజాన్ పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

స్థానికసంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

ప్రజాపక్షం/భువనగిరి : రాబోయే రంజాన్ పండుగను ప్రశాంతంగా, సామరస్య వాతావరణంలో నిర్వహించుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ మీటింగ్ హాలులో వివిధ శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు, వివిధ కుల సంఘాల నాయకులతో అడిషనల్ ఎస్పీ లక్ష్మీ నారాయణతో కలిసి అదనపు కలెక్టర్ పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రంజాన్ పండుగను సోదరభావంతో, శాంతి భద్రతలకు భంగం కలగకుండా జరుపుకోవాలన్నారు. ప్రార్థనా స్థలాల వద్ద తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ వంటి మౌలిక సదుపాయాలను సంబంధిత శాఖలు సమన్వయంతో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీస్ శాఖ అధికారులు పండుగ రోజుల్లో ప్రత్యేక బందోబస్తు, ట్రాఫిక్ నిర్వహణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ పండుగను సంతోషంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో మైనారిటీ సంక్షమే అధికారిని జయమ్మ, మున్సిపల్ చైర్మన్ తంగెళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, సంబంధిత శాఖల అధికారులు, పీస్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మాదిగలకు రాజ్యసభ స్థానాన్ని కేటాయించాలి

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి ప్రస్తుతం భర్తీ కాబోతున్న రాజ్యసభ స్థానాలలో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఒక సీటు కేటాయించాలని ఎంఎస్‌పిజిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ ఎఆర్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ,కాంగ్రెస్ పార్టీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ డిమాండ్ చేశారు.పట్టణంలో ఉన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇందిరమ్మ క్యాంప్ ఆఫీసు ముట్టడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి నుంచి మాదిగల పట్ల నిర్లక్ష్యంగా, సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని విమర్శించారు. శాసనసభ ఎన్నికలు పూర్తయిన తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో మూడు ఎస్సీ రిజర్వేషన్లు ఉంటే అందులో ఒక్కటి కూడా మాదిగలకు ఇవ్వకుండా అణచివేశారని విమర్శించారు. బొజ్జ దేవయ్య,తరి ఏడుకొండలు,మాచర్ల సుదర్శన్, మాసారం వెంకన్న బొజ్జ చిన్న,కందుల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

ప్రజాపక్షం/యాదాద్రి కలెక్టరేట్ : బాలసదనంలో ఉన్న విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం భువనగిరిలో గల మీనానగర్‌లో బాలసదనంను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆకస్మిక తనిఖీ చేశారు. బాలసదనంలో ఎంతమంది సిబ్బంది ఉన్నారని, అటెండన్స్ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఎంత మంది విద్యార్థులు ఉన్నారని, విద్యార్థులు ఏ ఏ తరగతులు చదువుతున్నారని అడిగి తెలుసుకున్నారు. బాలసదనంలో ఉన్న పిల్లలతో కలెక్టర్ ముచ్చటించారు. రుచి కరమైన భోజనం అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను మీకు ఏమి అయినా కావాలా అని అడగగా పిల్లలు మ్యూజిక్ టీచర్ కావాలని తెలుపగా పిల్లల కోరిక మేరకు మ్యూజిక్ టీచర్‌ను తాత్కాలికంగా నియమించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులందరికీ హెల్త్ ప్రొఫైల్ ఉందా అని అడిగి తెలుసుకున్నారు. బాలసదనంలో వాటర్ ఫిల్టర్ పనిచేయడం లేదని తెలపడంతో వెంటనే మరమ్మతులు చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బెడ్ షీట్‌లు సరిగా లేకపోవడంతో కొత్త బెడ్ షీట్లు ఇవ్వాలని సూచించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న బాలసదనం భవనం యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నరసింహ రావు, మున్సిపల్ కమిషనర్ రామలింగం, భువనగిరి తహసీల్దార్ జగన్ మోహన్ ప్రసాద్, బీఆర్‌బీ కో ఆర్డినేటర్ అనంత లక్ష్మీ , యశోద, బాలసదన్ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయంలోనే మైనార్టీలకు సంక్షేమ పథకాలు

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా బుధవారం పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డులో మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఆమేర్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై ఆధ్యాత్మిక వాతావరణంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మౌలానా మౌలానా బషీర్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు.నల్లగొండ పట్టణం స్మార్ట్ సిటీగా అభివృద్ధి చెందేందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ ఎంఏ హఫీజ్ ఖాన్,మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి,కార్పొరేటర్లు నదీమ్, హాజీ, ఎంఐఎం నాయకుడు మోయిన్ పాల్గొన్నారు.

ఆరోగ్య లక్ష్మి కమిటీ ఏర్పాటు

ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం మరిపడిగ గ్రామంలో బుధవారం అంగన్‌వాడీ కేంద్రంలో ఆరోగ్య లక్ష్మీ కమిటిని ఏర్పాటు చేయడం జరిగింది. కమిటి చైర్మన్‌గా సర్పంచ్ గూడెపు కుమార్ ఎన్నికయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణిలు, బాలింతలు, చిన్నారులు రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కళమ్మ, స్వరూప, ఆశ కార్యకర్తలు భాగ్య, ధనమ్మ, గర్భిణిలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

శారదకు సన్మానం

ప్రజాపక్షం/మర్రిగూడ: మండల విద్యాశాఖ అధికారిణిగా,నూతనంగా బాధ్యతలు చేపట్టిన శారదను,పిఆర్‌టియూ మండల శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు.మండల కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయంలో,మర్యాదపూర్వక భేటీ నిర్వహించిన సంఘం నాయకులు,ఆమెకు పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పిఆర్‌టియూ మండల ప్రధాన కార్యదర్శి మాస బాలరాజు మాట్లాడుతూ.. నూతన ఎంఈఓ నాయకత్వంలో మండలంలోని, ప్రభుత్వ పాఠశాలలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ,పిఆర్‌టియూ నాయకులు భాగ్యలక్ష్మి,హైమావతి, రఘు, బిక్షం, స్వరాజ్యం, అంజయ్య, సిరాజ్, గంగభవాని పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్లు పంపిణీ

ప్రజాపక్షం/నలగొండ టౌన్ : వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ 104 ఏ సీనియర్ సిటిజన్ కపుల్స్ నల్లగొండ వారి ఆధ్వర్యంలో వనమాలక్ష్మయ్య విజయ ల సహకారంతో బుధవారం పట్టణంలోని దేవరకొండ రోడ్డులో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు సింగిరికొండ గోవర్ధన్, కార్యదర్శి మురారిశెట్టి కృష్ణయ్య,కోశాధికారి గజవెల్లి యాదయ్య,జిల్లా గవర్నర్ వీరెల్లి సతీష్ కుమార్,జిల్లా కార్యదర్శి నూనె కిషోర్ కుమార్ పాల్గొన్నారు.